# గాంధారి మార్కెట్ కమిటీలో
## కొనుగోలు కేంద్రం, ఎరువుల దుకాణల తనిఖీ



3లో





శుక్రవారం 14-11-2025 పేజీలు : 9




- గూడు లేని వారికి అవగాహన కల్పిస్తూ, లక్ష రూపాయలు ఇస్తామని హామీ
- * మహిళా లా అభివృద్ధి దిశగా విధుల నిర్వహణ
- * కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భిక్కనూరు ముందంజ

# నిరుపేదల గూడే తన లక్ష్యం..

**భిక్కనూరు, నవంబర్ 13(ప్రజాజ్యోతి) :** కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా భిక్కనూరు మండలం లో 649 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా జంగంపల్లి గ్రామంలో 59 ఇండ్లు మంజూరు కాగా వీటిలో మండలం ముందంజలో ఉంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇందుకు మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి మరియు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ల పర్యవేక్షణ మరియు సలహాలు సూచన తరువాయి 2లో

## దేవి రోడ్డులో వన్ వే ను
# క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన సి.పి



నిజామాబాద్ రూరల్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) : నిజామాబాదు లో అత్యంత రద్దీ రోడ్డు అయినా దేవీ రోడ్డు నందు తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతున్నందున ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు గత మూడు నెలల నుంచి వన్ వే ను ట్రాఫిక్ పోలీస్ వారు ప్రారంభించారు.ఇట్టి దేవి రోడ్డు నందు గల వన్ వే ఎలా పని చేయుచున్నదని తెలుసుకోవడానికి పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య కాలినడకన గురువారంసాయంత్రం సమయాన సుమారు 6 గంటల సమయంలో దేవీ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన గల ఫ్లై ఓవర్ నుంచి ఎల్.వి.ఆర్ వరకు గల రోడ్డు దేవి రోడ్డు నుంచి కిసాన్ గల్లి గంజ్ కు వెల్లు రోడ్డు గాంధీ చౌక్ నుంచి గంజ్ వరకు గల రోడ్ల లో కలియ తిరిగి సమీక్షించడం జరిగినది. ఇట్టి సమీక్షలో కమిషనర్ ప్రజలతో మమేకమై వన్ వే వలన ఏమైనా ఇబ్బందులు కలుగుచున్నాయా లేదా ఎంత వరకు ప్రయోజనం ఉన్నది తెలుసుకోవడానికి ప్రజలతో మాట్లాడి వారి నుంచి వివరాలు సేకరించారు, అలాగే దేవీ రోడ్డుకు వస్తువులు కొనడానికి నిమిత్తం వచ్చే ప్రజలు మరియు దేవి ఆలయానికి వచ్చే భక్తులు పార్కింగ్ ఎక్కడ చేయుచున్నారని అదేవిధంగా దగ్గరలో గల సెల్లార్లను అదేవిధంగా కాళీ ప్రదేశాలలో పార్కింగ్ చేయడానికి సాధ్యాసాధ్యాలను, బై లెన్లను పరిశీలించినారు.

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న
# కామారెడ్డి జిల్లా పీఆర్వో



3లో

- అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర
- మీ రాతల ప్రజల్లో విశ్వాసం పెంచి పోలీసు ప్రతిష్ఠ పెరగాలి




3లో

## ఘనంగా కాలభైరవుడి
# బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలు



## హరినామ సప్తాహంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

గాంధారి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని మహాదేవ్‌పల్లి గ్రామంలో గత మూడు రోజులుగా అఖండ హరినామ సప్తాహం భక్తి ఉత్సాహంతో వైభవంగా కొనసాగుతోంది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం హాజరైయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామస్తులు భక్తి మార్గంలో సాగుతూ, నిరంతరాయంగా హరినామ స్మరణ చేస్తూ కీర్తనలతో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడం అభినందనీయమైన విషయం" అని తెలిపారు. సప్తాహాన్ని పురస్కరించుకుని భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ హరి నామ స్మరణలో మునిగిపోయారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం అలముకుంది. వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ సప్తాహాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు సంకల్పించారు. హరినామ కీర్తనలతో గ్రామం మారుమ్రోగుతోంది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గాంధారి మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు తదితరులున్నారు.

# నిరుపేదల గూడే తన లక్ష్యం

* **గూడు లేని వారికి అవగాహన కల్పిస్తూ, లక్ష రూపాయలు ఇస్తామని హామీ**
* **మహిళా లా అభివృద్ధి దిశగా విధుల నిర్వహణ**
* **కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భిక్కనూరు ముందంజ**



భిక్కనూరు, నవంబర్ 13(ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా భిక్కనూరు మండలం లో 649 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా జంగంపల్లి గ్రామంలో 59 ఇండ్లు మంజూరు కాగా వీటిలో మండలం ముందంజలో ఉంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇందుకు మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి మరియు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ల పర్యవేక్షణ మరియు సలహాలు సూచనలు చేస్తూ ఎప్పటికీఅప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ అవగాహన కల్పిస్తూ... నిధుల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తూ, పేదలకు సొంతింటి కలలు సహకారం చేయడంలో వీరి కృషి అభినందనీయం. అదేవిధంగా ఏపీఎం సాయిలు మహిళా సంఘాల ద్వారా మండలంలోని ప్రతి గ్రామాన్ని నిర్మాణం చేపట్టిన ప్రతి ఒక్కరికి ఒక లక్ష రూపాయలు ఐకెపి ద్వారా రుణాన్ని ఇప్పిస్తూ గూడు లేని వారికి గూడు కట్టుకునే విధంగా, మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే కుటుంబాల అభివృద్ధి జరుగుతుందని, వారు స్వశక్తిపై నిలబడే విధంగా గ్రామ సంఘాలలో అనేక పథకాలను గ్రామ సంఘాల ద్వారా మహిళలకు చేరువ చేస్తున్నట్టుగా మహిళా సంఘాలను ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకొని లక్షాధికారి నీ చేసే దిశగా కృషి చేస్తానన్నారు. ప్రతి మహిళ తమ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా అభివృద్ధి కోసం ఇంతలా పాటుపడుతున్న అధికారి మరొకరు లేరు.



## ఇందిరమ్మ మార్క్ఔట్ పనులు పరిశీలించిన జడ్పీ సీఈఓ చందర్





గాంధారి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలో గురువారం జిల్లా జడ్పీ సీఈఓ చందర్ ఇందిరమ్మ హౌసింగ్ మార్క్ఔట్ పనులను పరిశీలించారు. మండలంలోని మదుగు తాండా గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ఔట్ వేయించగా, గాంధారి మండల కేంద్రంలో ఒక ఇంటికి ముగ్గు వేయడం జరిగింది. తదనంతరం సీఈఓ చందర్ ఐకేపీ మరియు ఈజీఎస్ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి మార్క్ఔట్ పనులు పూర్తి చేయించి, వెంటనే గృహనిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీఎం ప్రసన్నకుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ మరియు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి..

* **రైతుల నుండి తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యం మొత్తాన్ని రికవరీ చేయాలి..**
* **సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..**




కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ. జిల్లాలో రైస్ మిల్లర్లు దోపిడీని అరికట్టాలని దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లలో కొందరు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి అదనంగా కొందరు రైస్ మిల్లు యజమానులు 5 నుండి 8 కిలోల వరకు రైతులు నుండి తరుగు పేరుతో రైస్ మిల్లర్లు సోమ్ము చేసుకుంటున్నారని సెంటర్ నిర్వాహకులకు సైతం రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారన్నారు అలాంటి రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గన్ని సంచులు ఇవ్వకుండా రైతులను నష్టపరుస్తున్నారని గన్ని సంచుల ఇవ్వకుండా కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. ఇలాంటి రైస్ మిల్లర్లు వారి నుండి రికవరీ చేయాలని తేమ శాతంతో నిమిత్తం లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బోనస్ డబ్బులు ఇంకా జమ చేయలేదని వెంటనే వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడి పై త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

* **కన్వీనర్ బత్తుల ఈశ్వర్**




రాజంపేట, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : దళితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కామారెడ్డి జిల్లా కన్వీనర్ బత్తుల ఈశ్వర్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు, అణచివేతలను అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమాజంలో దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, జిల్లా ప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా కాలభైరవుడి బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలు

* **ప్రత్యేక అతిథి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**

రామారెడ్డి నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో వెలసిన అతి పురాతనమైన పవిత్రమైన మహా పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న ఏకైక క్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి వారి జన్మదిన బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా అంగరంగ వైభవంగా ఇరు గ్రామాలలో ప్రధాన వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో స్థానిక ప్రజలే కాకుండా వివిధ జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి సేవకు పాత్రులయ్యారు.

* **ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మాట్లాడుతూ....!**









శ్రీ కాలభైరవస్వామి ఆలయం అత్యంత పవిత్రమైనది, ప్రసిద్ధి గాంచినది. ఈ ఆలయాన్ని దక్షిణ కాశీగా అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాను. ఈ మధ్యకాలంలో అసెంబ్లీలో కూడా ఆలయ అభివృద్ధి కొరకు ప్రస్తావించడం జరిగింది. ఈ క్షేత్రానికి ప్రముఖులు, సినీ తారలు, రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు కూడా ఇక్కడకు వచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకుంటారు. అని అన్నారు. నేను స్వయంగా రామారెడ్డి బిడ్డను నా చిన్ననాటి జ్ఞాపకాలు అంతా కలభైరవస్వామి ఆలయంతో ముడిపడి ఉన్నాయి. చిన్నప్పటి నుండి స్వామివారి ఉత్సవాలను చూస్తూ, వాటిలో పాల్గొంటూ పెరిగాను. ఈ ఆలయ అభివృద్ధి కోసం నా కృషి నిరంతరం కొనసాగుతుంది. అని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. స్వామివారిని అంగరంగ వైభవంగా రథంపై ఇరుగు గ్రామాలలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. యువకులు, గ్రామస్తులు, భక్తులు, డప్పుల చప్పులు, డీజే సౌండ్ సిస్టంతో ప్రత్యేకంగా ఎమ్మెల్యే ఆలయం వరకు రథోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా కన్నుల విందుగా అగ్నిగుండములు జంగం ప్రభు స్వామి, జంగమ పంతులు, భక్తులు, అగ్నిగుండాలలో పాల్గొని అగ్నిపై నడిచారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది వారు నిర్వహించారు. భారీ బందోబస్తు తో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా వైద్య సేవలను కూడా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ శర్మ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుర్ల ప్రభురాంచంద్రం, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భారత్ స్వచ్ఛంద సేవకులు, విద్యుత్ సిబ్బంది. పలు గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు మొగుళ్ల ప్రవీణ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రావు ఫ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నామాల రవి, కామారెడ్డి రవి గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు పిప్పరి గణేష్, ఉప అధ్యక్షుడు అద్నాన్, కోఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, రాజేందర్ గౌడ్, నామాల శంకర్, గంగారాజాం గౌడ్, బండి ప్రవీణ్, అంబాయి ప్రసాద్, లేగల ప్రసాద్, తూర్పు రాజు, గంజి సతీష్‌గుప్తా, పటిగల శ్రీనివాస్, గుర్జగుంట స్వామి, భాస్కర్ రెడ్డి, గొల్ల బైరయ్య యాదవ్, సిహెచ్ రాజు, లింగాపురం శంకర్, ఇసనపల్లి గ్రామ నాయకులు యువకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, ముగింపు రోజు లో భాగంగా శాంతియుతంగా బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలను ముగించారు.



# డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కామారెడ్డి జిల్లా పీఆర్వో

* **అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర**
* **మీ రాత -ప్రజల్లో విశ్వాసం పెంచి పోలీసు ప్రతిష్ట పెరగాలి**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్‌లోని పేట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు రోజులపాటు జరిగిన పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్వో) శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పి ఆర్ ఓ) జి. రాములు అద్భుత ప్రతిభ కనబరచి, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందు కున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, పీఆర్వో రాములు ని అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – “పీఆర్వోలు ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలుగా ఉండాలి. ప్రతి సంఘటనలో పోలీసు శాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేరవేయడం మీ ప్రధాన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసు శాఖ ప్రతిష్ట మరింత బలపడుతుంది. ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ అత్యంత కీలకం” అని పేర్కొన్నారు. ఎస్పీ ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పీఆర్వో జి. రాములు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా సేవలో మరియు కమ్యూనికేషన్ వ్యవస్థ అభివృద్ధిలో వినియోగిస్తానని తెలిపారు.



## నూతన ఇంచార్జి డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్
# డా. ఎం. విద్యా రాణ్ వల్కర్

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 13. (ప్రజాజ్యోతి) : గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదల, వైద్య సిబ్బంది సమన్వయం, మాతాశిశు ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని డాక్టర్ విద్యా తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన



ఎల్లారెడ్డి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మండలంలోని అజామాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీడీవో తాహెరా బేగం, ఎంపీవో ప్రకాష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి మండలంలో అర్హులైన లబ్ధిదారులకు పలువురికి ఇంటి మంజూరు చేసి పత్రాలను జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇంకా ఇండ్లు ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించుకోవాలని అన్నారు.ఇంటి నిర్మాణాలు చేపడుతున్నందుకు ఏమైనా సమస్యలుంటే తమకు తెలిపాలని సూచించారు. ఇందుకోసం మూడు దశలను బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తాహెరా బేగం, ఎంపీవో ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చలి కాలంలో పిల్లల జాగ్రత్త తప్పనిసరి



*** వైద్యాధికారి సురేష్**

రామారెడ్డి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : చలి రోజురోజుకీ పెరిగిపోతోంది.ఈ కాలంలో పిల్లలకు స్వెట్టర్లు వేయడం, కొన్ని రకాల పదార్థాలు పెట్టకపోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవడం సహజమే. వీటితో పాటూ అదనంగా తీసుకోవాల్సిన మరికొన్ని జాగ్రత్తలూ ఉన్నాయి. ఈ కాలంలో మనమే నీళ్లు ఎక్కువగా తాగం. పిల్లల పరిస్థితీ ఇంచు మించు అలాగే ఉంటుంది. ఇది వారిలో డీహైడ్రేషన్ సమస్యకు కారణం అవుతుంది. అందుకే మంచినీళ్లు అడక్కపోయినా, దాహం వేయట్లేదని చెప్పినా రోజు అప్పుడప్పుడూ వారికి కొద్ది కొద్దిగా నీళ్లు తాగించండి. స్నానం చేయించే ముందు పిల్లల ఒంటికి కొద్దిగా కొబ్బరినూనె రాయండి. అందులో యాంటీ ఆక్సిడెంట్లూ, విటమిన్లూ ఉంటాయి. ఫలితంగా చర్మం పొడిబారకుండా తేమగా ఉంటుంది. వాతావరణం చల్లగా ఉందని మరీ వేడినీళ్లతో స్నానం చేయించడమూ మంచిది కాదు. దాని వల్ల చర్మం పొడిబారే ఆస్కారం ఉంది. గోరువెచ్చని నీళ్లను పోయడం అన్ని విధాలా మంచిది. ఈ కాలంలో పిల్లలకు సాధారణంగా జలుబూ, దగ్గూ లాంటివి రాకుండా ఉండేందుకు మీరు ఇంట్లోనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు ఆడుకున్నాక, స్కూలు నుంచి వచ్చాక, చేతులకు దుమ్మూ ధూళీ అంటుకున్నాయని అనిపించినప్పుడూ చేతులు కడుక్కునేలా చూడాలి. అదీ గోరువెచ్చని నీళ్లూ, సబ్బుతో కడుక్కుంటే మంచిదని చెప్పాలి. దీనివల్ల క్రిముల బెడద చాలా మట్టుకు తప్పుతుంది. ఈ కాలంలో చాక్లెట్లు,ఇతర జంక్ ఫుడ్ని తినిపించమని అడిగినా కొని పెట్టకపోవడమే మంచిది. వేళకు తినడం, పడుకోవడం అలవాటు చేయండి. ఫలితంగా వారిలో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. సాధారణంగా పిల్లలు చిరుతిళ్లూ, ఇతర ఆహార పదార్థాలూ తోటివారితో పంచుకునేలా ప్రోత్సహిస్తుంటాం. కానీ జలుబూ, జ్వరంతో బాధపడుతున్నప్పుడు పదార్థాలు పంచుకోకుండా తగిన సూచనలు చేయాలి. అని పలు సూచనలు చేశారు.



# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమించాలి

**: బి. మల్లేష్**

ఎడపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : మల్టీ నేషనల్ కంపెనీల ప్రయోజనాలకై పనిచేస్తున్న మోడీ విధానాలను వ్యతిరేకించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం బోధన్ పట్టణంలో బీడీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని కార్మిక వర్గం ఎన్నో త్యాగాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించివేస్తోందని విమర్శించారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ల వల్ల యూనియన్ల ఏర్పాటుకు, సమ్మెలకు, హక్కుల కోసం పోరాటాలకు అవరోధాలు ఏర్పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీఎఫ్ కార్మికులందరికీ నెలకు కనీసం ₹9,000 పెన్షన్ అందజేయాలని, పీఎఫ్ నిధులను షేర్ మార్కెట్లో పెట్టడాన్ని నిలిపివేయాలని, పెండింగ్లో ఉన్న డబ్బులను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన బీడీ కార్మికులందరికీ జీవనభృతిని అందించాలని, మిగతా హామీలను కూడా అమలు చేయాలని మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మి, హరి ప్రియ, సవిత, కవిత, నవీన, సునందా, గంగామణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి నుంచి
# ఉన్నత హోదాకు ఎదుగుదల

*** డాక్టర్ విజయ మహాలక్ష్మికి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో పదోన్నతి**



రాజంపేట నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన పదోన్నతుల్లో భాగంగా ఉన్నతాధికారులు ఆమెకు ఈ అదనపు బాధ్యతలు అప్పగించారు. కామారెడ్డి ఏరియా ఆసుపత్రి, బాన్సువాడ, హనుమాజీపేట్, బిచ్కుంద, బిక్కనూర్, రాజంపేట ప్రాంతాల్లో ఆమె చేసిన విశిష్ట సేవలను గుర్తించి, దోమకొండ డివిజన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, “డివిజన్ పరిధిలోని ఆరోగ్య సేవలను మరింత విస్తరించి ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తాను” అని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆమె పదోన్నతిపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల పనులను
## వేగవంతం చేయాలని సూచించిన ఎంపీడీవో బాలకృష్ణ

రాజంపేట, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామాన్ని ఎంపీడీవో బాలకృష్ణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద గృహాలు నిర్మిస్తున్న లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి మాట్లాడి, గృహ నిర్మాణాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ హౌసింగ్ పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, నర్సరీల డెమో అథెంటికేషన్, పన్ను వసూళ్లు, కార్మిక సమీకరణ వంటి అంశాలపై సమయపాలనతో వ్యవహరించాలని ఆదేశించారు.



# తాను చదువుకున్న పాఠశాల పునర్నిర్మాణానికి
## ₹1 కోటి విరాళం ప్రకటించిన విజయ్ కుమార్

దోమకొండ నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : దోమకొండ మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునర్నిర్మాణం కోసం స్థానికుడు విజయ్ కుమార్ భారీ విరాళం ప్రకటించారు. అదే పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్న విజయ్ కుమార్, కృతజ్ఞతా సూచకంగా పాఠశాల అభివృద్ధికి ₹ 1 కోటి విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బాండ్ పేపర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మికి గురువారం అందజేశారు.

# నేడే బాలల దినోత్సవం



*** నెహ్రూ ఆకాంక్ష రూపమే చిల్డ్రన్స్ డే..!**

రామారెడ్డి నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : మన దేశంలో జరిగే ముఖ్య వేడుకల్లో బాలల దినోత్సవం ఒకటి. నవంబర్ 14 వచ్చిందంటే దేశమంతా పిల్లల పండుగలో బిజీగా మారిపోతుంది. ఈ సందర్భంగా పిల్లలకు మన దేశంలో ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలుసుకోవాల్సిన ఆవశ్యకత తెలపాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అదేవిధంగా

*** బాలల ప్రాథమిక హక్కులు ఇవే...!**

చిల్డ్రన్స్ డే లేదా బాలల దినోత్సవం ఈ పండుగ కేవలం పిల్లల కోసం ఏర్పాటు చేసినది. మన దేశంలో ఉన్న ప్రతి బిడ్డా ఆనందంగా ఉండాలన్న నెహ్రూ ఆకాంక్ష రూపమే ఈ చిల్డ్రన్స్ డే. మన దేశ మొదటి ప్రధాన మంత్రి అయినా జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ప్రేమ. వారు కనిపిస్తే చాలు ఆయన మనసు కరిగిపోయేది. అందుకే పుట్టిన రోజున అంటే నవంబర్ 14న భారతదేశంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. చాచా నెహ్రూ కోరిక ప్రకారం పిల్లలకు వారి హక్కులు, విద్యా, సంక్షేమం అన్ని సవ్యంగా అందాలి. అలా అందించే బాధ్యత ఈ ప్రభుత్వం, పెద్దలు, సమాజానిదే. అందించే బాధ్యత మనదే మన దేశ పిల్లల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు ఇవన్నీ, వీటిని వారికి అందించే బాధ్యత మనదే మన దేశంలో జరిగే ముఖ్య వేడుకల్లో బాలల దినోత్సవం ఒకటి. నవంబర్ 14 వచ్చిందంటే దేశమంతా పిల్లల పండుగలో బిజీగా మారిపోతుంది. ఈ సందర్భంగా పిల్లలకు మన దేశంలో ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలుసుకుందాం.

*** బాలల ప్రాథమిక హక్కులు ఇవే..!**

బాలల ప్రాథమిక హక్కులు ఇవే మమ్మల్ని ఫాలో అవ్వండి

చిల్డ్రన్స్ డే లేదా బాలల దినోత్సవం ఈ పండుగ కేవలం పిల్లల కోసం ఏర్పాటు చేసినది. మన దేశంలో ఉన్న ప్రతి బిడ్డా ఆనందంగా ఉండాలన్న నెహ్రూ ఆకాంక్ష రూపమే ఈ చిల్డ్రన్స్ డే. మన దేశ మొదటి ప్రధాన మంత్రి అయినా జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ప్రేమ. వారు కనిపిస్తే చాలు ఆయన మనసు కరిగిపోయేది. అందుకే ఆయన పుట్టిన రోజున అంటే నవంబర్ 14న భారతదేశంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. చాచా నెహ్రూ కోరిక ప్రకారం పిల్లలకు వారి హక్కులు, విద్యా, సంక్షేమం అన్నిసవ్యంగా అందాలి. అలా అందించే బాధ్యత ఈ ప్రభుత్వం, పెద్దలు, సమాజానిదే. రాజ్యాంగం అవసరమైనప్పుడు చికిత్సను అందించాలి. అందరి పిల్లలను సమానంగా చూడాలి. పేద, ధనికా అనే బేధం ఇక్కడ లేదు. అదే ఈ సమానత్వ హక్కు చెబుతోంది. జీవించే హక్కు ఈ భారతదేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు జీవించే హక్కు ఉంది. వారికి పూర్తి స్వేచ్ఛను, భద్రతను ఇవ్వాల్సిన బాధ్యత సమాజానిదే. వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సమాజం, ప్రభుత్వానిదే అని ఆర్టికల్ 21 చెబుతోంది. వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదు.

పిల్లలను వారి జాతి, మతం, కులం, లింగం కోసమే.

*** దోపిడి నుంచి రక్షణ..!**

ఎన్నో చోట్ల పిల్లల అక్రమ రవాణా జరుగుతోంది. వారిని బలవంతంగా వెట్టి చాకిరీలోకి పంపిస్తున్నారు. ఇలా చేయకుండా వారి అక్రమ రవాణాలను అడ్డుకోవడానికి ఆర్టికల్ 23 ఏర్పాటు చేశారు. దీని ప్రకారం పిల్లలను అక్రమంగా తీసుకెళ్లి పనుల్లో పెట్టుకోవడం నేరం.

*** ప్రమాదకర పనులు..!**

కూడా వారు పలానా వారి అబ్బాయి అనే హక్కును కల్పిస్తుంది. ఎవరూ కూడా బిడ్డ జాతీయతను లేదా కుటుంబ సంబంధాలను నిర్వీర్యం చేయలేరు.

*** పర్యావరణ హక్కు..!**

పిల్లలు తమ చుట్టూ ఉన్న పరిసరాలలో ఆనందంగా జీవించే సురక్షిత పర్యావరణ హక్కును వారికి ఇవ్వాలి. వారి ఆనందాన్ని దూరం చేసి పరిసరాలలో దుర్వినియోగం, హింస, దోపిడీ వంటి వాటికీ గురికాకుండా రాజ్యాంగం రక్షణ కల్పిస్తోంది.

*** అభివృద్ధి హక్కు..!**







రాజ్యాంగం కూడా పిల్లల కోసం కొన్ని హక్కులను కల్పించింది. ఆ హక్కుల వారికి అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

**బాలల ప్రాథమిక హక్కులు..!**

భారత రాజ్యాంగం బాలల కోసం అనేక ప్రాథమిక హక్కులను ఇచ్చింది. వారి కోసం బాలల హక్కుల చట్టాన్ని చేసింది. వాటిలో కొన్ని ముఖ్యమైన చట్టాలు ఉన్నాయి. వీటి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలి. తమ పిల్లలకు కూడా వీటి గురించి చెప్పాలి.

*** ఆ హక్కులు ఏంటో తెలుకుందం...!**

మన దేశ పిల్లల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు ఇవన్నీ, వీటిని వారికి కూడా పిల్లల కోసం కొన్ని హక్కులను కల్పించింది. ఆ హక్కుల వారికి అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

బాలల ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగం బాలల కోసం అనేక ప్రాథమిక హక్కులను ఇచ్చింది. వారి కోసం బాలల హక్కుల చట్టాన్ని చేసింది. వాటిలో కొన్ని ముఖ్యమైన చట్టాలు ఉన్నాయి. వీటి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలి. తమ పిల్లలకు కూడా వీటి గురించి చెప్పాలి. ఆ హక్కులు ఏంటో తెలుసుకోండి.

*** పిల్లలకు సమానత్వపు హక్కు..!**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం ప్రతి బిడ్డా సమానమే. ప్రతి బిడ్డను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. వారికి ఆధారంగా వివక్షకు గురి చేయకూడదు. వారు పుట్టిన ప్రదేశం, వారి రంగు, రూపం ఆధారంగా వివక్షను చూపించకూడదు. అందరి పిల్లలను సమానంగా చూడాలని ఆర్టికల్ 15 వివరిస్తోంది.

*** ఉచిత నిర్బంధ విద్యాహక్కు..!**

ఆర్టికల్ 21ఏ చెబుతున్న ప్రకారం ఈ దేశంలో పుట్టిన ప్రతి పిల్లాడికి ఉచిత విద్యను అందించాలి. అలాగే నిర్బంధ విద్యను కూడా ఇవ్వాలి. ముఖ్యంగా ఆరు ఏళ్ల నుండి 14 సంవత్సరాల మధ్య పిల్లలకు విద్యను కచ్చితంగా అందించాల్సిందే. నిర్బంధ విద్య అంటే వారికి ఇష్టం లేకపోయినా కూడా వారిని స్కూల్లో జాయిన్ చేసి చదివించాల్సిన బాధ్యత ఉంది. అది వారి భవిష్యత్తు

పద్నాలుగేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ఉద్యోగాలలో నియమించుకోకూడదు. ముఖ్యంగా ప్రమాదకర పరిస్థితుల్లో చేసే పనుల్లో వీరిని ఉంచకూడదని ఆర్టికల్ 24 చెబుతోంది.

*** భాగస్వామ్య హక్కు..!**

పిల్లలు తమకు నచ్చిన విషయాలను లేదా నచ్చిన చదువును గురించి అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు వారికి ఉంది. వారి అభిప్రాయాల్ని కొట్టిపడేయాల్సిన అవసరం లేదు. వారి అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని రాజ్యాంగం వివరిస్తుంది. గుర్తింపు హక్కు ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఒక పేరు, జాతీయత కచ్చితంగా ఉంటుంది. అలాగే వారి కుటుంబ సంబంధాల విషయంలో

ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆరోగ్యపరంగా సంరక్షణ లభించాలి. పోషకాహారం అందించాలి. వారి సంపూర్ణ అభివృద్ధికి అవకాశాలు కల్పించాలని రాజ్యాంగం ఆర్టికల్ 39 ఎఫ్ లో వివరిస్తుంది. బాలల దినోత్సవం వస్తే ప్రతి పాఠశాలలో రకరకాల టాలెంట్ షోలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సరదా ఆటలు పెడుతూ ఉంటారు. నిజానికి పిల్లలకు తమకు ఈ దేశం నుంచి కల్పించే రక్షణ వ్యవస్థ గురించి చెప్పాలి. వారి రాజ్యాంగపు హక్కుల గురించి వివరించాలి. వారు ఎక్కడైనా హింసకు గురైతే వారిని వారు ఎలా కాపాడుకోవాలో, రక్షణను ఎలా కోరాలో వివరించాలి. అలా అయితేనే బాధలు సురక్షితంగా ఎదగగలరు. అని ఆకాంక్షిస్తూ చిల్డ్రన్స్ డే జరుపుకుంటారు.

## డ్రైనేజ్‌పై ఇండ్లు, చెరువుల అలుగు కాలువలు ఇరుకు

# ప్రజా సమస్యలకు తెరతీస్తున్న ఆక్రమాలు

నిజామాబాద్ రూరల్ , నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పేరుతో ప్రకృతి మీద దాడులు జరుగుతున్నాయి. చెరువుల రక్షణ కాలువలు, డ్రైనేజ్ లైన్లపై సొంత స్థలాల్లా ఇళ్లు, షాపులు కట్టేస్తున్నారు. అధికారులు మాత్రం చూసీ చూడనట్టే ఉంటున్నారు.గత రెండు నెలల క్రితం కురిసిన తేలికపాటి వర్షానికే గ్రామాల్లోని తక్కువ స్థలాలన్నీ ముంపుకు గురయ్యాయి. చెరువు నుంచి వెళ్లే కాలువ పూర్తిగా బ్లాక్ కావడంతో నీరు ఇళ్లలోకి చేరింది. స్థానికులైన గ్రామస్తులు మాట్లాడుతూ.. " గత 15 సంవత్సరాల క్రితం ఈ దారిలో నీరు అలుగు ద్వారా వాగులోకి వెళ్ళేది. చెరువుకి వెళ్లేది. ఇప్పుడు ఇక్కడ వాగులుఆక్రమించుకోవడంతో (రాను రాను రాజు గుర్రం గాడిద అయ్యిందని అనే సామెత వర్తిస్తుంది) చెరువులోకి నీరు రావడానికి కూడా ఇబ్బందిగా మారుతుంది. ఇల్లు, సిమెంట్ రోడ్డు. నీరు వెళ్లే దారి లేదు." అని అన్నారు. మండల కేంద్రంలోనూ పరిస్థితి తేడా లేదు. సిరికొండ మండలంలోని పలు గ్రామాలలో డ్రైనేజ్ లైన్ పైనే కొన్ని కొత్త ఇళ్లు నిర్మించారు. వర్షం పడగానే మురుగు నీరు బయటకు రాలేక ఇళ్లలోకి చేరిపోతోంది. దుర్వాసనతో ప్రజలు విసిగిపోతున్నారు. గ్రామాల ప్రజలు తెలిపారు.

*** పర్యావరణ కార్యకర్తలు చెబుతున్నారు**

* "పకృతికి దారి మూసేస్తే అది మనకే ప్రమాదం. చెరువులు, కాలువలు జీవనాధారం. ప్రభుత్వం తక్షణమే సర్వే చేసి అక్రమాలు తొలగించాలి".

* గ్రామస్తులు ప్రజా జ్యోతి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు – అధికారులు పరిశీలన చేసి డ్రైనేజ్, కాలువలపై నిర్మాణాలు తొలగించాలని, శాశ్వత పరిష్కారం చూపించాలని. ప్రజలు అంటున్నారు.

* ప్రకృతి మీద మానవ దాడులు ఆగక పోతే, రేపటి వర్షం ప్రళయంగా మారే ప్రమాదం ఉంది. కాలువలు, చెరువులు కాపాడటం మనందరి బాధ్యత.





# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

*** బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**

ఎడపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్‌పి) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం బిఎల్‌పి ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ సర్వే నెంబర్ 188/1లో నివాసం ఉంటున్న 50 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎడపల్లి, అంబం గ్రామాల్లో జోగిని కుటుంబాలకు 1987లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు, సాగు భూములు కేటాయించినప్పటికీ ప్రస్తుతం అంబం గ్రామంలోని కాలనీ శిథిలావస్థకు చేరిందని, ఆ కుటుంబాలకు కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు కట్టివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, బిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తలారే సంజయ్, బిఎల్‌పి బోధన్ డివిజన్ కన్వీనర్ డి.పోశెట్టి, నాయకులు లాలు కాంమ్లే, అలాగే మూడు గ్రామాలకు చెందిన పేద ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి కుమారుడు వివాహానికి హాజరైన

# రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్‌దాన్



నిజామాబాద్ రూరల్ , నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండల ప్రముఖ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి కుమారుడు వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్‌దాన్ ప్రత్యేకంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేదికను అద్దంలా అలంకరించగా, చైర్మన్ ను స్థానిక ప్రజలు, యువకులు ఘనంగా ఆహ్వానించారు. చైర్మన్ తాహెర్ బిన్ హమ్‌దాన్ మాట్లాడుతూ.. "రాజారెడ్డి ప్రజాసేవలో నిలకడగా ఉన్న నాయకుడు. ఆయన కుమారుని వివాహానికి రావడం నాకు ఆనందం కలిగించింది. నూతన దంపతులు సుఖశాంతులతో జీవించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను." అన్నారు. ఈ కార్యక్రమానికి పలు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేదిక వద్ద సాంప్రదాయ వాతావరణంలో సాగే ఈ వేడుకలో అతిథులకు స్వాగతం పలికిన ఎన్నం రాజారెడ్డి అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# గాంధారి మార్కెట్ కమిటీలో కొనుగోలు కేంద్రం, ఎరువుల దుకాణాల తనిఖీ



గాంధారి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : గాంధారి మార్కెట్ కమిటీలో వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను గురువారం మండల వ్యవసాయ అధికారి రాజా లింగం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఏఈఓ నిఖిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజా లింగం మాట్లాడుతూ – "రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. గాంధారిలో ఎరువులు, విత్తనాల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను కూడా పరిశీలించినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సక్రమమైన తూకాలు, సంచులు, తడినిర్ణయం వంటి అంశాలను సక్రమంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించరు.

# పిట్లం నూతన ఎంపీవోగా సాయన్న



పిట్లం, నవంబర్ 13(ప్రజాజ్యోతి) : పిట్లం మండల నూతన పంచాయతీ అధికారిగా ఎంపీఓగా సాయన్న గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిట్లం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఈ పదవిలో పనిచేసిన నాగరాజు బదిలీపై మాచారెడ్డి వెళ్లారు.

# యువకుడిపై పోక్సో కేసు నమోదు

నాగిరెడ్డిపేట్,నవంబర్13(ప్రజాజ్యోతి): ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన 13 సంవత్సరాల మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వివాహిత యువకుడు అత్యాచారానికి పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి ఇద్దరు సంతానం కాగా అతని భార్యతో మైనర్ బాలికకు సాన్నిత్యం ఉంది. ఇదే అదునుగా భావించిన యువకుడు ఇంట్లో భార్య లేని సమయంలో మైనర్ బాలికకు ఫోన్ చేసి అక్క ఇంటికి రమ్మంటుందని చెప్పాడు.ఇదేమి తెలియని బాలిక ఆ ఇంటికి వెళ్లడంతో గత నాలుగు నెలలుగా అత్యాచారం చేశాడని తెలిపారు.ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని తెలిపారు.ఈ మధ్య బాలికకు ఆరోగ్యం సరిగా లేక పోవడంతో బాలిక తల్లి మెదక్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించగా 3 నెలల గర్భవతి అని తెలపడంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. బాలికను సఖీ కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# నేరవేరుతున్న పేదోడి స్వంత ఇంటి కల




కమ్మర్ పల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేదోడి స్వంత ఇంటి కళ నెరవేచడం లో భాగంగా కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి మొదటి విడత లో 45మంది లబ్ది దార్లను ఏంపిక చేశారు. లబ్దిదార్లకుమంజూరు పత్రాలను అందజేసి ఇళ్ళ నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. అందులో మొదట 37 ఇళ్ళ నిర్మాణం కోసం కోలుతాలు చేశామని గ్రామ కార్యదర్శి సౌం దర్య తెలిపారు. కాగా బెసుమేట్ వరకు 23 పూర్తి చేశామని,6 రుపు లెవల్ వరకు 2స్లాబ్ వరకు పూర్తి చేశామని ఆమె తెలిపారు.ఇంకా మార్కోట్ కానివి 8,కాగా దశల వారీగా పనులు చేస్టున్నాట్లు తెలిపారు. .పనులను ఎపటికప్పుడు పర్యవేక్షతు నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం బిల్లు దశల వారీగా పంపిణి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# సన్మాన సభకు తరలి వెళ్లిన కుర్నాపల్లి గ్రామస్తులు



ఎడపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :ప్రభుత్వ సలహాదారుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొట్ట మొదటిసారిగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో, నినాదాలతో ఉత్సాహంగా స్వాగతం పలికిన గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి గారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గాంధారి హనుమంత్ రెడ్డి, కాట్నపల్లి రాజా గౌడ్, శేఖర్ రెడ్డి, గంగాధర్, కొంద్ర సంజయ్, ఎజాస్, అలకుంట సాయిలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగామార్చలి

* **ఉల్లాస్ కార్యక్రమం లో అధికారులు**



ఆర్మూర్, నవంబర్13 (ప్రజాజ్యోతి) : ఆర్మూర్ మండల ప్రజా పరిషత్ హాల్ లో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్ డి ఎ మండల సమాఖ్య ఆధ్వర్యం లో ఉల్లాస్ కార్యక్రమం పైన గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు, వి ఓ ఎ లకు గ్రామాలలో 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రతీ ఒక్కరూ చదవడం వ్రాయడం నేర్చుకుంటే అంకెలు గుర్తించి వారి లెక్కలు వారు చేసుకొని నైపుణ్యాలను పెంచుకొని ఆదాయాలను పెంచు కోవడం తో పాటు ఆరోగ్యం, పోషణ మరియు వారి యొక్క జీవన ప్రమాణాలు పెంచుకొని అభివృద్ధిని సాధిస్తారని అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో చదువు నేర్చుకున్న విద్యార్థులు, యువత, గ్రామస్థాయి లో పనిచేసే సిబ్బంది, వాలంటీర్ లు ప్రతీ ఒక్కరూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దడం లో భాగస్వాములు కావాలని ఎంపీడీవో శివాజీ, ఎంఈఓ రాజాగంగారాం ,అన్నారు.ఈ శిక్షణకు ఏపిఎం భూమేశ్వర్ గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్పందన, అరుంధతి ఏపిఓ (అడల్ట్ ఎడ్యుకేషను) సి సి లు తిరుపతి, రవి, ప్రకాష్, సవిత, కల్పన, భాగ్య లక్ష్మి, సి ఆర్ పి లు మాధవీలత, స్రవంతి. వి ఓ అధ్యక్షులు, విఓఎలు లు హాజరయ్యారు. లు తిరుపతి, రవి, ప్రకాష్, సవిత, కల్పన, భాగ్యలక్ష్మి,సిఆర్పీ లు మాధవీలత, స్రవంతి. విఓఅధ్యక్షులువివోఎలు పాల్గొన్నారు.




# పిట్లం మండల
## ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

పిట్లం, నవంబర్ 13 ప్రజా జ్యోతి : పిట్లం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అర్ధ వార్షిక పరీక్షల నిర్వహణ, అడ్మిషన్ రికార్డులు, టీచింగ్ డైరీలను పరిశీలించారు. అధ్యాపకులతో మాట్లాడి బోధన పద్ధతులు, విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, చదువులో మెరుగుపడాలని సూచించారు. అధ్యాపకులకు బోధన ప్రమాణాలు, పరీక్షల నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు.



## ఎల్లారెడ్డి పట్టణంలో
# అమృత్ పనుల ప్రారంభం

ఎల్లారెడ్డి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా పైప్లైన్ పనులను గురువారం ప్రారంభించారు. పట్టణంలో కొన్నిరోజులు క్రితం సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులు ప్రారంభమైనప్పటికీ, వాటర్ పైప్లైన్ పనులు పెండింగ్లో పడ్డాయి. దీంతో రెండో వార్డు మాజీ కౌన్సిలర్ భర్త విద్యాసాగర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. దీంతో గురువారం నుంచి పనులు ప్రారంభం అయ్యాయి. పనులను పరిశీలించిన వారిలో మాజీ వార్డు సభ్యుడు విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు పాషా, ఇంతియాజ్, మధు ఉన్నారు. రెండో వార్డులోని బీసీ కాలనీలో సైతం పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభానికి సహకరించిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. కాలనీవాసులు మహేష్, నరేష్ కుమార్ తదితరులున్నారు.

# ఈ నెల 15 న కామారెడ్డి బీసీ ఆక్రోష సభ





కమ్మర్ పల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి : ఈనెల 15వ తేదీన తలపెట్టిన బీసీ ఆక్రోష సభ కోసం గురువారం రోజున కమ్మర్పల్లి మండలం రాజరాజేశ్వర నగర్ గ్రామంలో కమ్మర్పల్లి మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు మరియు జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ రామా గౌడ్, డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజు సంయుక్తంగా కలిసి నల్లూరు గ్రామ ఎస్సీ సంఘ నాయకులను జరగబోయే బీసీ ఆక్రోష సభకు ఆహ్వానించారు ఈ సందర్భంగా జిల్లా బీసీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ రామ గౌడ్ మాట్లాడుతూ, 15వ తేదీన కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోష సభకు, మన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండలం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు గుర్రం నరేష్, మెరుగు నాగేశ్వర్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద సుదర్శన్ రెడ్డి కి
# ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు


ఇందల్వాయి, నవంబర్ 13,( ప్రజా జ్యోతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారుగా నియమితులైనా తొలిసారిగా నిజామాబాద్ జిల్లా విచ్చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,కాంగ్రెస్ నేతలు టిపిసిసి కార్యదర్శి నాగేష్ రెడ్డి, తాహెర్ బీన్ హుందాన్,జిల్లా నాయకులు, గురువారం ఘనంగా స్వాగతం పలికారు,అనంతరం శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు



హోదాను కేటాయించినా మొదటిసారి జిల్లాకు వస్తుండడంతో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ కు భారీ కారు ర్యాలీతో పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాలా అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాల్లో
# పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ శుభకార్యాల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు.మోపాల్ మండలంలోని బోర్గం భూమా రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి మోహన్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన భూపతిరెడ్డి గారు, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.అలాగే అంకాపూర్ సప్తగిరి కళ్యాణ మండపంలో జరిగిన జైడి (అర్గుల్) చిన్నా రెడ్డి, జక్రాన్పల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పుత్రిక వివాహ వేడుకకు హాజరై, వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని



ఆశీర్వదించారు. తదుపరి పెర్కిట్ శ్రావణ్ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ చింతలపల్లి గంగా రెడ్డి జక్రాన్పల్లి గారి పుత్రుడి వివాహానికి హాజరై, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ధర్పల్లి మున్నూరు కాపు కళ్యాణ మండపంలో, బైరెడ్డి సంతోష్ రెడ్డి (అన్సాన్పల్లి) మేనకోడలి వివాహ వేడుకలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించి సుఖసంతోషాల జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో పాటు పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, యూత్ నాయకులు ఉమ్మజి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో



బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండల్ ఆయా గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పట్టణంలో వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలనురమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో సంతోష్ కుమార్ పరిశీలించారు. వారికి ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ సెక్రటరీ కి తెలియజేయాలని అన్నారు. తొందరగా పూర్తి చేయించాలని గ్రామ సెక్రటరీలకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో ఇప్పటివరకు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులతో మరియు వారికి సంబంధించిన మేస్త్రీలను నిర్మాణము తొందరగా చేపట్టవలెనని ఆదేశించినారు. తదనంతరం రేపు జరిగిబోయే కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవోకార్యాలయం నందు శానిటేషన్ పనులను పరిశీలించడం జరిగింది.

# మద్యం తాగి
## వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

ఎడపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు జైలు శిక్ష విధించింది. ఖాజాపూర్ గ్రామానికి చెందిన చింతం సాయిలు మద్యం తాగి వాహనం నడిపినందుకు బోధన్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా, కోర్టు రూ.2,000 జరిమానా తో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించింది.



## దుప్పట్ల పంపిణీ చేసిన
## బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బుజ్జి

రెంజల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :రెంజల్ మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుజ్జి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతు శీతాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతుందని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో గల నిరుపెద కుటుంబాలను గుర్తించి ఏదోరకంగా ఆదుకోవాలని మానవతా దృక్పథం తో అలోచించి తన వంతుగా సహాయం చెయ్యాలని వృద్ధులు చలి తీవ్రతో ఇబ్బంది పడకుండా ఉండటానికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజల్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు అమ్రాది శేఖర్, గ్రామ పెద్దలు లోలపు సురేష్, కొత్వాల హనుమాన్లు, పాముల శంకర్, బుర్రకథ ఎల్లప్ప, బుర్రకథ సాయిలు, బుర్రకథ పోశెట్టి, బుర్రకథ బోయి రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నిజాయితీని చాటుకున్న మహేష్

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో లింబాద్రిగుట్ట పైన పర్సులో డబ్బులు ఫోన్ దొరకడంతో పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగింది పర్సులో డబ్బులు ఫోన్ లింబాద్రిగుట్ట పైన దొరకడంతో భీంగల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ఆధ్వర్యంలో అందజేశారు రవి మాట్లాడుతూ వస్తువులు దొరికితే వారికి తెలియకుండా తన దగ్గర దాచుకునేవారినీ చూస్తాము చాలా మందిని కానీ మీరు మీయొక్క మంచి మనసును తో పర్సు లో 3000 రూపాయలు నగదు మరియు సెల్ఫోన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అప్పచెప్పడం మీయొక్క మానవత్వానికి చాలా గ్రేట్ అన్న ఇలాంటి వారు మన దేశంలో ఉంటే ఏ వస్తువులు ఎక్కడ మర్చిపోయిన అవి మళ్లీ మనకు తిరిగి వస్తాయన్న నమ్మకం కలుగుతుంది మీరు ఎక్కడ ఉన్న మీకు మరియు మీ కుటుంబానికి ఆ భగవంతుడు మంచిగా చూడాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను



# ఇటీవల వర్షాలకు పాడైన రోడ్లను వెంటనే బాగు చేయాలి

* మేము చేస్తే మట్టి రోడ్లు మీరు చేస్తే శాశ్వత రోడ్డు
* నెల రోజులు మీకు టైం ఇస్తున్నాము
* లేకపోతే పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తాం....
* జిల్లా బిజెపి అధ్యక్షులుదినేష్ కులచారి




నిజాంబాద్ జిల్లా, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : ధర్పల్లి మండల్ గోవింద్ పల్లి గ్రామంలో చెరువుగట్టు పక్కనే రహదారి ఉంది చెరువులో నీళ్లు ఉండడం వల్ల ఊట నీరు రోడ్డుపైకి వచ్చి రోడ్డంతా పాడై అయిపోయింది దానిని ఈరోజు నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షలు దిణేష్ కులచారి ఆధ్వర్యంలో మొరంబోసి మరమ్మత్తులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం మొత్తంలో రోడ్లన్నీ వర్షాలకు దెబ్బతిన్న వాటిని డంబార్ రోడ్ వేయాలీ నెల రోజుల టైం ఇస్తున్నాం లేకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్లు చేయలేని పరిస్థితి ఉంటే సెంట్రల్ గవర్నమెంట్ నిధులు చాలా ఉన్నాయి వాటిని వాడుకుందాం అని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తికి తన ఊరు నుండి వేరే ఊరు కు వెళ్లడానికి రోడ్లు బాగుంటేనే వెళతారు రోడ్లు బాగా లేకపోతే ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఉంటది ఇక్కడ గోవిందపల్లి రోడ్డు మరి అద్వానంగా ఉంది ఈరోజు మొరం పోసి రోడ్డు బురద లేకుండా చేసిన ఈ చెరువు కట్టకు సైడ్ వాల్ కట్టి దాని పక్కనే మోరి ఏర్పాటు చేసి చెరువులో ఊటల ద్వారా వచ్చే నీటిని దారి మళ్లించి రోడ్డుపైకి రాకుండా చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, గోవిందపల్లి బిజెపి గ్రామ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు కరక గంగారెడ్డి, కోమటి దాసు, తాళ్ల రాము, కరోల శ్రీకాంత్, రాజమల్లు, నాయుడు రాజన్న, సరి చెంద్, గోవింద్ పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# సన్మాన సభకు
## భారీగా తరలిన కాంగ్రేస్ శ్రేణులు

రెంజల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ సలహాదారుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొట్టమొదటిసారిగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పలు గ్రామాల ప్రజలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో, నినాదాలతో ఉత్సాహంగా స్వాగతం పలికిన కాంగ్రేస్ శ్రేణులు సుదర్శన్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి గారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జావిదోద్దిన్, సురేందర్ గౌడ్, నితిన్, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, బాబు, రాజు,కలీం బేగ్,రవి, వెంకట్, వేణు, శ్రీనివాస్, రమేష్,కార్తీక్,శ్రీకాంత్, కిరణ్,ఉబెద్,అబ్జాల్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

ప్రజా జ్యోతి, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలో చింతలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూరు లో ఈ రోజు స్వయం పాలన దినోత్సవం నిర్వహించడమైనది ఈ 10 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఉదయం 9 గం॥ ల నుండి సాయంత్రం 3:30 గం॥ ల వరకు వివిధ తరగతులకు పాఠాలను బోధించారు తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా విద్యార్థులను సన్మానించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఒకరోజు ఉపాధ్యాయులుగా ఉంటే ప్రతి రోజు ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులు చూసి తీసుకున్నామని ఇక నుండి క్రమశిక్షణ తో ఉపాధ్యాయులను గౌరవిస్తామని దీనిద్వారా మేము ఏదైనా సాధిస్తామనే నమ్మకం కలుగుతుందని తెలియ జేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు టీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్ పటేల్ గారు పాల్గొని విద్యార్థులను మనసారా అభినందించారు భవిషత్ లో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశీర్వదించి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చన్న, గంట అశోక్ , గంగారాం, రాజేందర్,నర్సయ్య , బలిరాం,శ్రీనివాస్ , ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను
# పరిశీలించిన కమిషనర్

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండల్ మున్సిపల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పట్టణంలో వివిధ వార్డులలో నిర్మిస్తున్న ఇందిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలనురమ్మ ఇండ్ల నిర్మాణాలను గౌరవ కమిషనర్ గోపు గంగాధర్ పరిశీలించారు. వారికి ఏమైనా సమస్యలు ఉంటే వార్డ్ ఆఫీసర్లకు తెలియజేయాలని అన్నారు. తొందరగా పూర్తి చేయించాలని వార్డ్ ఆఫీసర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో ఇప్పటివరకు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులతో మరియు వారికి సంబంధించిన మేస్త్రీలను నిర్మాణము తొందరగా చేపట్టవలెనని ఆదేశించినారు. తదనంతరం రేపు జరిగిబోయే కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నందు శానిటేషన్ పనులను పరిశీలించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో సంబంధిత మేనేజర్ మరియు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు